# బాబాయి వీలునామా

## డాక్టర్ పరుచూరి రాజారామ్

అసలు బాబాయి ప్రవర్తన అంతా వింతగానే వుండేది. బాబాయిది బ్రహ్మచారి బ్రతుకేమో కాస్త చనువుగా కష్టం సుఖం చెప్పుకుంటే నాతోనే. అంతా నన్నాయన పెంపుడు కొడుకనేవారు. నాకుమాత్రం ఆయనలో నన్నేకాదు ఎవర్నీ పెంచుకునే లక్షణాలూ ఎప్పుడూ కనపడలేదు. ఒక ముసలావిడ వంట చేసి పెట్టేది. బంగళాలాంటి పెద్ద కొంప. అద్దెకుకూడా ఇచ్చేవాడు కాదు. ఒంటిపిల్లి రాకాసిలా వుండే బాబాయిని చూస్తే వూళ్ళో జనానికి భయంకూడా! పలుకరిద్దామన్నా 'భయమే' ఒద్దెమంటే తెద్దెమనే బాబాయితో మాట్లాడటానికి ఎవరికీ సహనం వుండేదికాదు. పెంపుడుకొడుకని వచ్చిన అపప్రథవల్లగానీ, మరెందువల్లైనాగానీ నేనుమాత్రం బాబాయితో నిర్భయంగా వుండేవాణ్ణి. బాబాయికూడా నా నిర్భీకతని మెచ్చుకునేవాడు. కుర్రతనం! బాబాయి మెచ్చుకోలు నాసరా చేసుకుని బాబాయినే విమర్శించేవాణ్ణి. నేనొక్కణ్ణే ఆమాత్రం దగ్గర కాగలిగింది.

బాబాయి తాను హేతువాదినని చెప్పుకునేవాడు. అలా చెప్పుకోవటం ఫ్యాషన్ కనుక చెప్పుకునేవాడని నా అనుమానం! అదొక్కటే కాదు స్వేచ్ఛా సమానతల గురించి తరచు చింకిలెక్చర్లు దంచేవాడు. ఏదైనా అడిగామో! ఇక గంట లెక్చరు. అయినా నేను వూరుకునేవాణ్ణి కాదు. అన్ని పనులూ వింతగా కనబడేట్లు చేయాలన్నదే బాబాయి అభిమతం అనుకుంటాను. సంచలనం సృష్టించి నలుగురి దృష్టిలోనూ పడాలన్న తాపత్రయం హెచ్చు.

హేతువాద సంఘంలో బాబాయి సభ్యుడు కూడా! "బి రేషనల్... వై డోంట్ యు థింక్?" అంటూ మొదలెట్టేవాడు ప్రతిదానికీ! ఉత్తి సెన్సేషన్ కాక, బాబాయిలో హిపోక్రసీ కరుడుకట్టి వుందని నాకు అనుమానం. అనుమానం పూర్తికే రాలేదు. బాబాయిగారింటికి తెల్లవారుతూనే వెళ్తే, ఆ త్రోవనే వూళ్ళోవున్న రెండు దేవాలయాల పూజార్లూ వెళ్తూ కనిపించేవారు. శుచిగా స్నానం చేసి దైవపూజ కోసం ఆత్రంగా వెళ్ళే వాళ్ళిద్దరిలోనూ పూరందరికీ ఏదో పవిత్రత గోచరించేది. సగౌరవంగా, వినయంగా ప్రవర్తించే వాళ్ళు. బాబాయి మాత్రం పనిగట్టుకుని "షికారెళ్దాం రారా!" అంటూ నన్ను వెంట పెట్టుకుని వాళ్ళ వెనకాలే బయల్దేరి లెక్చర్లు దంచేవాడు.

"అసలు యీ దేశం ఎందుకు నాశనమైందంటావ్?" అని ప్రశ్నించి, తానే "మతమూ పూజార్ల మూలంగానే" అనేవాడు.


"ఏ దేశమైనా, ఏ వ్యవస్థ అయినా ఎందుకు నాశనమవుతుందంటావ్?" అని అడిగి "మతమూ పూజార్లే నాశనం చేశారు! చేస్తారు!" అనే వాడు. మతాన్నీ, దేవుణ్ణీ, పూజార్లనీ తిట్టినతిట్టు తిట్టకుండా తిట్టేవాడు పాపం! ఈయన ఆరడుగుల భారీకాయాన్ని నిగనిగలాడే నల్లటి ముఖంతో ఎర్రటి జీరలతో మెరిసే కళ్ళనీ చూసి పూజార్లు తలవంచుకు వెళ్ళిపోయేవారు.

అసలు సంగతి మరచిపోయాను. అదే-బాబాయి హిపోక్రసీ గురించి. మతాన్నీ దేవుణ్ణీ యిన్ని తిట్లూ తిట్టేవాడు, ప్రొద్దున్నా, సాయంత్రం ఏదో గొణుగుతున్నట్లుండేవాడు. మొదట్లో వడ్డీ లెక్కలు గుణించుకుంటున్నాడనుకున్నాను. తరువాత అతి మెల్లగా పాడుకుంటున్నాడేమో అనుకున్నాను. రానురాను



నా క్యూరియాసిటీ పెరిగింది. బాబాయిగుణించుకోవటంలేదు. పాట అసలే కాదు. జాగ్రత్తగా బాబాయి నన్ను గమనించకుండా నేను బాబాయిని గమనించాను. ఈ గొణిగేటప్పుడు ఉద

కవితకి కార్టూన్ :




యం తూర్పుకేసీ, సాయంత్రం పడమర కేసీ నిలుచుంటున్నాడు బాబాయి. రోజూ వరండాలో నిలబడి గొణుక్కునే వాడు. ఒక రోజున బాబాయి వరండాలో కొచ్చే ముందే నేను పక్క గదిలో దూరాను. కిటికీ పక్కగా కూర్చున్నాను. నా రాకను బాబాయి గమనించలేదు. గొణుక్కోవటం మొదలు పెట్టాడు దొంగ దొరికి పోయాడు. "ఓం! భూర్భువః!

కవితకి కార్టూన్ :



స్వః తత్సవితుర్వరేణ్యమ్!...." నిత్యం గాయత్రి జపిస్తాడన్నమాట! చెప్పొద్దూ నా కొళ్లు మండింది. బయటేమో నాస్తికుడి కబుర్లూ హేతువాద సంఘాలూ, లోపలేమో గాయత్రి జపాలూ, అష్టోత్తర శత నామాలూ, సుప్రభాతాలూ!

నా కూరుకోబుద్ధి కాలేదు బయటకొచ్చి ఝాడించాను. "ఏంటి, బాబాయ్! నువ్ చెప్పే దేమిటి? చేసేదేమిటి?". బాబాయి అవతార పురుషుడిలా నవ్వాడు. ఆ నవ్వుని మళ్ళా సున్నితంగా రెట్టించాడు. రెండవసారి నవ్విన నవ్వు నన్ను కొన్ని సెంటిమీటర్లు కుదించి హీనపరచినట్లు కనిపించింది.

"ఒరేయ్! నువ్వేం విన్నావ్? గాయత్రి జపిస్తు తగా...అంతేనా! అందులో ఏముంది? సూర్యుడి ప్రసక్తి ప్రశస్తిని! సూర్యుడు దేవు దేమిటి? ఎదురుగా కనపడుతుండేను. భూమి మీద మనం నిలబడి వుంటేను! ఇదంతా సహేతుకమే!" అన్నాడు. నేను నోరు తెరిచాను! "అయితే బాబాయ్! నీ నాస్తికసంఘమూ హేతువాదసంఘమూ వప్పుకుంటాయా దీనికి?" అన్నాను కోలుకుని.

"ఒరేయ్, వాళ్ళొప్పుకునేదేమిటి? ఇది వాళ్ళ పరిధికి మించిన ఆలోచన! వాళ్ళను ఎదగనివ్వు! అప్పుడు వాళ్ళకు సరైన భాష్యం చెప్తాను. అర్థమవుతుంది. అయినా గాయత్రి జపం నిర్హేతుకమా?....?" అంటూ దంచటం మొదలెట్టాడు. బాబాయిని హిపోక్రైట్ అన కూడదు. ఏదోకాసీ మొత్తం మీద పెద్దపదమో కొత్త పదమో వాడాల్సిందేననిపించింది. (రాస్కెల్! అనలేకపోయాను. ఏమూలో ఆస్తి నాకు రాస్తాడన్న ఆశ వుండేమో!).

o o o

అందరి కంటే బాబాయి ద్వేషించే వాడొకాయన వుండేవాడు. బాబాయి కంటేచిన్న వాడే – సుబ్బయ్య. సుబ్బయ్యకు రెండు, మూడెకరాల పొలం వుంది. పిల్లలు లేరు. బాబాయి బంగళాకు కొద్ది దూరంలోనే సుబ్బయ్య పెంకుటిల్లు. ఊళ్లో చటకారీ దేవతలకు పూజాలూ, పునస్కారాలూ, బలులూ




అన్నీ సుబ్బయ్య ఆధ్వర్యాన్నే జరిగేవి. ఆ ఇద్దరు పూజారుల తరువాత సుబ్బయ్యే 'బాబాయి పీడితుడు'. క్షుద్ర దేవతారాధకుడని కాబోలు బాబాయి నోరు మరీ ఛండాలంగా వెళ్తుండేది. నాలుగైదుసార్లు బాబాయి ప్రక్కన నడవటానికి కూడా సిగ్గేసింది నాకు. ఒక రోజు నాకు చిర్రెత్తుకొచ్చింది. దానికి పెద్ద కారణమే వుంది. ఆ రోజు బాబాయి లాండ్ సీలింగ్ ఆఫీసర్లను కొంతమందినీ, హేతువాద సంఘం కార్యదర్శినీ, నాస్తిక సంఘంఅధ్యక్షుడినీ, అర డజను మందిని విందుకు పిలిచాడు. పరిచయం కొద్దీ కొందరూ, పలుకుబడికి దడిసి కొందరూ—అంతా వచ్చారు. ఆ రోజు ఏకాదశీ....పుణ్య దినం. ఉపవాసాలు చేసే రోజు. బాబాయి బ్రహ్మాండంగా కోళ్లూ, కౌక్కరాయిలూ కోయించి స్కాచ్ విస్కీతో విందు ఏర్పాటు చేశాడు. పంతం కొద్దీ ఆ రోజున అవన్నీ ఏర్పాటు చేసినందుకు హేతువాద సంఘం కార్యదర్శీ, నాస్తిక సంఘం అధ్యక్షుడూ బాబాయిని అభినందించారు వచ్చిన వాళ్ళల్లో ఒకాయన మాత్రం—పాపం బాబాయి సంగతి తెలీక అడిగేశాడు. "విందు వరకూ ఫరవాలేదు! ఏమిటండీ! ఈ తాగుడూ, మాంసాహారమూ?" అన్నాడు. బాబాయికి ఆయనతో పనుంది. అందువల్ల దూకుడుగాపోక "మీ మూఢనమ్మకాలు. వమ్ముచేయాలనే తపన. ఇవేళ తిండికీ, తాగుడికీ పరిమితుల్లేవు ఏమౌతుందో చూడండి!" అన్నాడు. ఆ మహానుభావుడు నిక్కచ్చిగా తాను తాగననీ మాంసాహారం తీసుకోననీ చెప్పేశాడు. బాబాయి విజయం సాధించినట్లు ముఖం పెట్టాడు. హేతువాద సంఘ కార్యదర్శిగారూ, నాస్తిక సంఘం అధ్యక్షులూ బాబాయిని పుబ్బేశారు. బాబాయి రెచ్చిపోయాడు. అధ్యక్ష, కార్యదర్శులూ బాబాయీ వుండిపోయారు. డోస్ ఎక్కువైంది. బాబాయికి ఎగపూపిరీ, దిగపూపిరీ. పెద్దగా మూలుగుతున్నాడు. కూర్చోమంటే కూర్చోడు. పడుకోమంటే పడుకోడు. గోలా....మూలుగు....గోలా.

ఎందుకోగాని బాబాయిని ఏడిపించటానికి



కవితకి కార్టూన్ :




సంపాదకుడంటే నా
కింపారెడు భక్తిగలదు, ఎంచేతనగా
సంపూర్ణ మనుజుడాతడు
ఛింపాంజీకన్నయను సిరిసిరిమువ్వా!!
— శ్రీశ్రీ

ఇదే అదననిపించింది ఆ ఊహే రాకూడదు. వచ్చింది. ఇంక నాకు దాన్ని ఆచరణలో పెట్టి దాకా తోచలేదు. అతిథులు వెళ్ళగానే బాబాయిని జాగ్రత్తగా పడుకోబెట్టి సరాసరి

కవితకి కార్టూన్ :

నా రాతలు శ్రోతల్లో
పుట్టించాయంట రోత
అయితే నా ఉద్దేశం
నెరవేరిందన్నమాట
— శ్రీశ్రీ



సుబ్బయ్యదగ్గర కెళ్ళాను. సుబ్బయ్య అర్ధ రాత్రిపూట నారాక చూసి ఆశ్చర్యపోయాడు. సుబ్బయ్యకు అంతా వివరించాను. "చిన్న తమాషా చేద్దాం సుబ్బయ్యగారూ! మీకు రోజూ బాబాయి తిట్లూ తప్పుతాయి, నాకు బాబాయి కవచం బద్దలుకొట్టిన ఆనందమూ దక్కుతుంది" అన్నాను. సుబ్బయ్య సరే నన్నాడు. నేను వీధిమలుపులో వంతెనమీద కూర్చుని అంతా చూస్తున్నాను. నా లెక్క ప్రకారం సుబ్బయ్య ఒక గంటలో వచ్చెయ్యాలి. తన్నులు తిని ముఖం వేళ్లాడేసుకొచ్చేసినా ఆశ్చర్యంలేదు! గంట అయింది. రెండు గంటలైంది. సుబ్బయ్యరాడు. వంతెన మీదే కునికాను. తెల్లవారు ఝామునే మెలకువ వచ్చింది. పూజార్లు వెళ్లారు. సుబ్బయ్య మాత్రం వెళ్ళలేదు. నాక్యూరియాసిటీకి నేనే తిట్టుకున్నాను. ఏమైందీ లోపల....సుబ్బయ్యేడీ? బాబాయికెలా వుంది? టిఫిన్ తినొచ్చి మళ్ళీ అక్కడే కూచున్నాను. వెళ్దామంటే ఒక వేళ సుబ్బయ్య బాబాయికి అంతా చెప్పే శాడేమోనని భయం. ఇంటికి పోదామంటే ఏమైందోననీ ఆత్రుతా! మధ్యాహ్నం భోజనం చేసి మళ్ళీ వస్తూ సుబ్బయ్య ఇంటి మీదుగానే వచ్చాను. సుబ్బయ్య జాడలేదు.

సూర్యుడు పడమటికి వాలాడు. సుబ్బయ్య బాబాయి ఇంట్లోంచి నిండుగా హాయిగా తృప్తిగా నిర్లక్ష్యంగా వెళుతున్నాడు. సుబ్బయ్య అలా వెళ్ళటం నా క్యూరియాసిటీని మరీ పెంచింది. "సుబ్బయ్యగారూ!" పిలిచాను. ఆయన వేదాంతిలా చిరునవ్వు నవ్వి ఆగకుండా వెళ్ళిపోయాడు. ఏదైతే అదవుతుందని నేను గబగబా బాబాయిగారింట్లోకివెళ్ళాను.

బాబాయి కొద్దిగా బలహీనంగా వున్నాడు. మంచం చుట్టూ నాలుగు ప్రక్కలా ప్రమిదల్లో వేసిన సాంబ్రాణి ఇంకా పొగ వస్తూనే వుంది. బాబాయి ప్రపంచంలోని ప్రశాంతినంతా పుక్కిటపట్టి తాగేసిన వాడిలా నిశ్చలంగా పడుకుని వున్నాడు.

"ఏం బాబాయ్! ఎలా వున్నావు? నేనొకటే మొద్దు నిద్రపోయను" అన్నా.

"అంతా పోలేరమ్మదయ! సుబ్బయ్య మహానుభావుడు!" అన్నాడు బాబాయి.

మూర్ఛపోతే నీళ్లు చల్లే వాళ్లు లేరనిగానీ లేకపోతే మూర్ఛ వచ్చేదేమో నాకు!

"ఏంటి బాబాయ్?" అన్నాను ఆశ్చర్యంగా. "అంతా పోలేరమ్మదయ! రాత్రి అతలాకుతలమయ్యానా? సుబ్బయ్య అర్ధరాత్రి దాటాక వచ్చాడు. నేను చావు బతుకుల్లో వున్నానని మంత్రజలం ఇచ్చి బ్రతికించమనీ నిద్రపోతున్న సుబ్బయ్యకు పోలేరమ్మ కలలో కనిపించి చెప్పిందట పాపం! దేవుడల్లే వచ్చాడు గనుక సరిపోయింది. లాగుడెక్కువై ఊపిరందలేదు. చచ్చానే అనుకో! సుబ్బయ్య పోలేరమ్మ ఆసరాతో ఒడ్డున పడేశాడు!" అన్నాడు.

బాబాయి హేతువాదంమీద నాకెన్నడూ నమ్మకంలేదు. తమాషాకు చేసిన చిన్న ఎక్స్పెరిమెంటుకు ఇంత మారతాడనీ అనుకోలేదు. వీటివల్ల వచ్చిందీ పోయిందీ కూడా ఏమీ లేదు. నేను దెబ్బతిన్నదల్లా ఓ వరకే!

బాబాయి పోయాడు. కర్మకాండలన్నీ ముగిశాక ప్లీడరుగారు బాబాయి ఆస్తి అంతా సుబ్బయ్యగారికీ పోలేరమ్మ గుడికీ రాసేసి పోయాడని చెప్పినప్పుడు నానోట మాట రాలేదు!!

(ఆధారం: మొపాసా)

---

కవితకి కార్టూన్ :

బారెట్లా అయితే సాం
బారెట్లాచెయ్యగలడు? భార్యయెదుట తా
నోరెట్లా మెదలించును?
చీరెట్లా బేరమాడు? సిరిసిరిమువ్వా?

— శ్రీశ్రీ






ప్రకృతి రహస్యం కనుగొనబడింది!




# ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది

ఫెయిర్ అండ్ లవ్లీలో గల ఒక ప్రత్యేకమైన పదార్థం చర్మం లోపల పనిచేస్తుంది. అది సహజంగా, మృదువుగా, సురక్షితంగా. అంతేకాదు, ఫెయిర్ అండ్ లవ్లీ మీ చర్మాన్ని బయట నుంచి కూడా సంరక్షిస్తుంది. దీనిలోని సూర్య కిరణాలను వడపోసే పదార్థాల మిశ్రమం, మీ చర్మం ఎండవల్ల నల్లబడకుండా కాపాడుతుంది. అయినప్పటికి సూర్య కిరణాలలోని ఆరోగ్యమంతటిని మీరు పూర్తిగా పొందగలుగుతారు. ఫెయిర్ అండ్ లవ్లీని రోజూ గనక వాడితే, 6 వారాలలో మీ శరీర ఛాయను ఇతరులు మెచ్చేలాగ ఎర్రబరుస్తుంది.




ఫెయిర్ అండ్ లవ్లీ—నల్లని చర్మాన్ని ఎర్ర బరపడం కోసం సున్నితమైన తీరు

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-FALOV. 10-1710 TL